## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, ప్రభాతవార్త



ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని గుంటూరురోడ్డు లోని టీడీపీ కార్యాలయం నందు ముస్లిం సోదరి సోదరీమణులకు గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి పార్టీ కార్యాలయం నందు ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ మీరంతా కష్టపడి గెలిపించునందుకు





కృతజ్ఞతలు, మీకు ఏటువంటి అవసరం వున్న నేను మీకు ఏప్పుడు అందుబాటులో వుంటాను అన్ని తెలియజేయడం జరిగినది. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిస్తూ ఒంగోలు నగరంలో 1.50కోట్లతో షాదీఖానా నిర్మాణం, ముస్లింల స్మశానవాటికలు అభివృద్ధి పరచడం, 750 ముస్లింల యువతకు 7.50కోట్లతో వ్యక్తిగత రుణాలు మంజూరు చేపించి ఇవ్వడం, పేద మహిళలకు రంజాన్‌తోఫా, కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదర సోదరీమణులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## చెరువులో పడి అన్నదమ్ములు మృతి

కురిచేడు, మార్చి 20, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇరువురు చిన్నారులు మృత్యువాత పడిన సంఘటన కురిచేడులో గురువారం నాడు చోటుచేసుకుంది. కురిచేడు పడమరమాల పల్లెకు చెందిన బత్తుల నరసింహారావు, కల్పనల చిన్నకుమారుడు బత్తుల పాల్ (8)తన స్నేహితుడితో కలిసి చెరువు దగ్గరకు వెళ్లి చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో జారి చెరువులో మునిగిపోతు న్నాడు. ఇది గమణించిన అతని మిత్రుడు దగ్గరలో గల పాల్ అన్న అయినటువంటి అభిషేక్(10)కి సమాచారం ఇచ్చాడు. పరుగుపరుగున తన తమ్ముడిని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో బత్తుల అభిషేక్ హుటాహుటీన చెరువులోకి దిగాడు. అతన్ని కాపాడబోయి అన్నకూడా అదే చెరువులో మునిగిపోయాడు. దీంతో బయట ఉన్నటువంటి బాలుడు విషయాన్ని పల్లెవాసులకు తెలియజేశాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఇరుగుపొరుగు వారు వారిద్దరిని వెలికితీశారు. అప్పటికే వారు మృతి చెందిఉన్నారు. ఇద్దరి కుమారులను పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల రోధన చూపరులకు కంటతడిపెట్టిస్తున్నాయి. ఈ ఘటనతో కురిచేడులో ఒక్కసారిగా విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఉదయం పాఠశాలకు వెళ్లి వచ్చిన తమ కుమారులు సాయంత్రానికల్లా విఘతజీవులు కావడం ఆ తల్లిదండ్రులకు అంతులేని ఆవేదనను మిగిల్చింది.

## జిల్లాకు అన్యాయం జరిగిందంటూ సిపిఎం ధర్నా

ఒంగోలు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లా విభజన పట్టించుకోవడం లేదంటూ సిపిఎం ఆధ్వర్యంలో జి.రమేష్ అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రానైట్, ఆక్వా, పొగాకు ద్వారా ప్రభుత్వ



ఖజానాకు ఏటా రూ.20వేల కోట్లు జమ అవుతుంటే జిల్లా అభివృద్ధి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. జిల్లా వాటాగా రూ.10వేల కోట్లు ఇస్తే వెలుగొండ, సంగమేశ్వరం, పాలేటిపాడు, గుండ్లకమ్మ ప్రాజెక్టులు పూర్తి అయి సాగునీరు, త్రాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్ల అప్పులతో రూపొందించడం, రాజధాని నిర్మాణానికి రూ.46వేల కోట్లు అప్పు చేయడం విడ్డూరమేనని, కేంద్రం ప్రకటించిన రూ.లక్ష కోట్లు గ్రాంట్ తెచ్చుకోవడంలో శ్రద్ధ చూపకపోతే జనం క్షమించరన్నారు. కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్ విషయంలో చిత్తశుద్ధి కరువైందని, దర్శి డ్రైవింగ్ స్కూల్, కొత్తపట్నం హార్బర్, పాకల బీచ్ హామీలను గుర్తు చేస్తున్నామన్నారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు నిలిపివేయడం అసంతృప్తి కలిగిస్తోందన్నారు. ప్రజాచైతన్య యాత్రలో తాము ప్రస్తావించిన అంశాలపై చర్యలు లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

## మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - ఎఐటియుసి డిమాండ్

ఒంగోలు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల 15 ఏళ్లుగా పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌కి




ఉపాధి పోతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి విరుద ్ధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. చిన్న పరిశ్రమలకు, ఇళ్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు అన్యాయమని, కాంట్రాక్టర్ల దోపిడికి అడ్డుకట్ట వేయలేదన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అదనంగా 13 జిల్లా కార్యాలయాలు వస్తున్నందున మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం దయ లేకుండా వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం ఎస్ఇని కలిసి వినతి పత్రం సమర్పించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## క్విస్ విద్యార్థుల ప్రాజెక్ట్‌కి ప్రథమ బహుమతి

ఒంగోలు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త



జెఎన్‌టియు కాకినాడలో జరిగిన జాతీయ స్థాయి టెక్ ఫెస్టివల్‌లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విద్యార్థులు రూపొందించిన సర్వైలెన్స్ స్పై కెమెరా కారు ప్రాజెక్ట్‌కు ప్రథమ బహుమతి లభించింది. మిలటరీ ఆపరేషన్స్, అండర్ కవర్ ఆపరేషన్స్, మైనింగ్‌లో ఉపకరించే ప్రాజెక్టు రూపొందించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జానకి రామిరెడ్డి, జశ్వరాజ్, కోటేశ్వరరావు, రాకేష్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్ఓడి డాక్టర్ హిమబిందు అభినందించారు.

# గుమ్మలంపాడు గయాళ్ళ భూముల గోల ఎంటీ..?

- 40 ఏళ్ల నుండి ఆ భూములను నమ్ముకుని జీవిస్తున్న రైతుల పరిస్థితి ఏంటీ..?
- ఈ భూములను కాజేసేందుకు ప్రయత్నిస్తున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పాత్ర ఎంటీ..?
- గయాళ్ళు భూములకు దొంగ పట్టాలు మంజూరు చేసి ముడుపులు పుచ్చుకున్న అధికారుల పాత్ర ఏంటీ..?
- మండలంలో హాట్ టాఫిక్‌గా మారిన గుమ్మలం పాడు గయాల్ భూములు

పామూరు, మార్చి 20, ప్రభాతవార్త





మండలంలోని వగ్గంపల్లి పంచాయతీకి చెందిన గుమ్మలంపాడు గ్రామ సర్వే నెంబరు 2,3,4,5 నెంబర్లలో గల 41ఎకరాల 21 సెంట్లు భూమిలో గత 40 సంవత్సరాల నుండి గ్రామానికి చెందిన అర్హులైన తొమ్మిది మంది పేదలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన రికార్డుల్లో సైతం 1బీ, అడంగల్‌లో సైతం సాగు చేసుకుంటున్న వారి పేర్లు నమోదై ఉండటం విశేషం. కాగా 2019లో ఒక విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన ముప్పరాజు విజయ్‌కుమార్ ఆ భూమి పై కన్నేశారు. ఇంకేముంది అధికార యంత్రాగాన్ని లోబరుచుకున్నాడు. నకిలీ ఎస్ఆర్‌తో చెల్లించాల్సిన ముడుపులు చెల్లించి ఆ భూముల్లో రికార్డులు తారుమారు చేశారు. ప్రొసైడింగ్ కాపీ లేకుండానే భూమి తమదంటూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుతం ఆ భూమిలో ఉద్యానవన పంటలైన బత్తాయి, నిమ్మ, జామ తదితర పంటలను సాగు చేసుకుంటున్నట్లు అబ్బూరి శేషయ్య అనే రైతు తెలిపారు. తొమ్మిది మందికి ఆ భూమి దిక్కని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019లో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగికి రాజకీయ నాయకుల సహకారం అందించి వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని మహిళలు అని కూడా చూడకుండా వేదించడమే కాక



నిర్భంధించి జైలు ఊసలు కూడా లెక్కించిన విషయాన్ని వారు కన్నీటిపర్యంతంగా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికి డబ్బున్న వాడితే రాజ్యం అంటూ ఏ ప్రభుత్వం వచ్చినా మాదే హవా అంటూ మీళ్లీ ఆ భూములు పొందేందుకు విశ్వప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్ కలిగి 22ఏ యాక్టును తొలగించి ముడుపులు ముట్టచెప్పి 2022లో ఆన్‌లైన్ చేయించుకున్నట్లుగా వారు వాపోయారు. గయాళ్ళ భూములకు నకిలీ ఎస్ఆర్ సృష్టించడమే కాకుండా దొంగపట్టాలతో అసలు రిజిస్ట్రేషన్ ఏ విధంగా ఉంటుందోనని మండలంలోని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై పలు పర్యాయాలు తాడేపల్లిలోని తెలుగుదేశం కార్యాలయంలో మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుకు విన్నవించుకున్నప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. జిల్లా యంత్రాగానికి పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఆక్రమణ దారుడిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆ ఊసే ఎత్తక పోవడం అవినీతి ఎంతమాత్రం పాకిపోయిందో అర్థమవుతుంది. ఎస్ఆర్ నెంబరు 290 7/11ఏ, 1963 అది పూర్తిగా నకిలీది అని తేల్చినప్పటికి శాఖ అధికారులు ఎందుకు న్యాయం చేయడం లేదని తొమ్మిది మంది రైతులు తమ గోడును వెలుబోసుకుంటున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు సైతం మాయమైనట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత తహశీల్దార్ ఒక్కింత చురుకైన పాత్ర పోషిస్తూ మండలంలో అవినీతికి తావు లేకుండా పని చేస్తున్నట్లు పలువురు అనుకుంటున్నారు. గుమ్మంపాడు గయాళ్ళ సంగతిపై తహశీల్దార్ బీవీ రమణారావు ఏవిధంగా స్పందిస్తారో తెలియాల్సి ఉంది. ఇప్పటికే మండలంలోని వాగు, వంక, పోరంబోకులతో పాటు చెరువులు సైతం భూకబ్జాదారుల కోరల్లో చిక్కుకొని మాయమైపోయాయయి. పామూరు పంచాయతీ పరిధిలోని కోట్ల విలువ చేసే గయాలి భూములు, గ్రామ కంతాలు, అసైన్‌మెంట్ భూములు భూబకాసురులు గద్దళ్ళా తనుకుపోయారు. ఇవన్నీ అదికారుల కనుసన్నల్లో జరిగినట్లు అందరికి తెలుసు. ఒక పేదవాగు ఒక చిన్న గుడిసె వేసుకుని జీవిస్తుంటే అతనిపై లేనిపోని కేసులు బనాయించే అధికారులు వందల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను యధేచ్ఛగా ఆక్రమించి కోట్లు గడిస్తున్నప్పటికి కళ్లు ఉండి చూడలేని కబోదిల్లా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులపై మండల ప్రజల దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా గుమ్మలంపాడులో సాగు చేసుకుంటున్న తొమ్మిది మంది రైతాంగానికి న్యాయం చేయని పక్షంలో మండలానికి చెందిన రైతులతో పాటు, ప్రజా సంఘాల నాయకులు సైతం ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు పలువురు తెలిపారు.

### అసలు మనిషేనా..

# పాఠాలు చెప్పాల్సింది పోయి పాడు పనులు..!

ఒంగోలు, ప్రభాతవార్త

విద్యాబుద్దులు నేర్పించి, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాలయాల్లో లైంగిక వేదింపుల ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ గురించి బోధించాల్సిన గురువులే విద్యార్థినుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న ఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ప్రకాశం జిల్లా కనిగిరిలో అలాంటి ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తనపై లైంగిక దాడి జరిగిన విషయాన్ని ఓ విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం బయటపడింది. కీచక టీచర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే పోలీసుల విచారణలో దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు.. పది మందికి పైగా విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు లైంగికంగా వేదింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే స్కూల్ హెడ్‌మాస్టర్ కానీ, ఇతర ఉపాధ్యాయునులు పట్టించుకోలేదన్న ఆగ్రహంతో మహిళలు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు. మరో వైపు లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు రంగారెడ్డిని విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులపై ఉపాధ్యాయుడు లైంగిక వేదింపుల వ్యహారం కలకలం రేపింది. సైన్స్ పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు రంగారెడ్డి పాఠశాలలో చదువుతున్న బాలికలపై గత కొంత కాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. రెండు రోజుల క్రితం ఆరో తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి బ్లీడింగ్ కావడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఆరా తీశారు. దీంతో తనపై సైన్స్ టీచర్ రంగారెడ్డి లైంగిక దాడికి పాల్పడినట్టు తెలిపింది. బిత్తరపోయిన విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడ్డ రంగారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనిగిరి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన లైంగిక వేదింపుల ఘటనపై పోలీసులు బాధిత విద్యార్థిని తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు చేసుకుని ఫోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడు రంగారెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో జరిగిన లైంగిక వేదింపుల వ్యవహారంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కనిగిరి ఇన్‌ఛార్జ్ సీఐ భీమా నాయక్ తెలిపారు.



కనిగిరిలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 630 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఇటీవల ఓ విద్యార్థినికి ఎక్కువగా బ్లీడ్ అవడంతో తల్లిదండ్రులు ఆరా తీశారు. విద్యార్థిని తనపై జరిగిన లైంగిక దాడి విషయం తెలపడంతో తొలుత పరువు పోతుందని భయపడ్డారు. అయితే అదే సమయంలో మరికొంత మంది విద్యార్థినులు కూడా తమపై కూడా లైంగిక దాడి జరిగిందని ముందుకు రావడంతో కలకలం రేగింది. గత కొంత కాలంగా విద్యార్థినులపై ఉపాధ్యాయుడు రంగారెడ్డి లైంగిక దాడులకు పాల్పడుతున్నట్లు విద్యార్థినులు హెడ్‌మాస్టర్‌కు, ఇతర ఉపాధ్యాయులకు చెప్పినా ఉపాధ్యాయుడు రంగారెడ్డి రాజకీయ పలుకుబడికి భయపడి ఎవరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. దీంతో నిందితుడు రంగారెడ్డితో పాటు పాఠశాలలోని హెడ్‌మాస్టర్, ఇతర ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాఠశాల దగ్గరకు చేరుకుని నిరసన తెలిపారు. లైంగిక దాడి గురించి తెలిసినా పట్టించుకోని ఇతర మహిళా టీచర్లను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

# ప్లాస్టిక్ కాటు.. చేటు..

ఒంగోలు, ప్రభాతవార్త

పర్యావరణాన్ని దెబ్బతీసే ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వాలు నిషేధించాయి. కానీ జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, ఇతర సామాగ్రి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇందులో ఒంగోలు నగరం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిస్తోంది. దీంతో రోడ్డు పక్కన డ్రైనేజీల్లో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. నగరానికి చెందిన కొందరు వ్యాపారులు జిల్లాలోని పలు ప్రాంతాలకు ప్లాస్టిక్ కవర్లను సరఫరా చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

### నిబంధనలు బేఖాతర్‌:

40మైక్రాన్‌ల కంటే తక్కువ మందం ఉంటే ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించింది. ఈ ప్లాస్టిక్ కవర్లును గాని, వస్తువులను గాని ఎక్కడా కూడా విక్రయించకూడదు. కానీ మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించకపోవంతో నగర, పట్టణా ల్లోని వ్యాపారులు, చిరు వ్యాపారులు నిబంధనలను బేఖాతర్ చేస్తున్నారు.

### ప్లాస్టిక్ ఎగుమతులకు అడ్డాగా ఒంగోలు:

ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు కంపెనీ నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఇతర సామాగ్రిని భారీగా నిల్వ చేసుకుని విక్రయాలు జరుపుతున్నారు. 50 మైక్రాన్‌ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువులను కిలో రూ.130లు చొప్పున అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ప్లాస్టిక్ హోల్‌సేల్ వ్యాపారులు, నగరంతో పాటు మున్సిపాలిటీలోని కొందరు అధికారుల వరకు ప్రతి నెల ముడుపులు ముట్టచెప్పు ప్లాస్టిక్



విక్రయాలను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అందువల్లే అధికారులు కూడా సదరు వ్యాపారుల గోడౌన్‌లు, దుకాణాల వైపు చూడటం లేదు. ఒక వేళ ప్రభుత్వం నుంచి ఒత్తిడి వస్తే హడావుడి చేస్తారు. తోపుడు బండ్ల వ్యాపారులు, కిరాణా షాపు యజమానులకు జరిమాన విధించి చేతులు దులుపుకుం టున్నారు. ఫలితంగా నగర, మున్సిపాలిటీల పరిధిలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. దీంతో ప్రజా రోగ్యం, పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేస్తుండటంతో వాటిని తిని మూగజీవాలు మృతి చెందుతున్నాయి. పూలు, పండ్లతో పాటు ఏ చిన్నపాటి వస్తువులు కొన్న ప్లాస్టిక్ కవర్లలో చుట్టివ్వడం సాధారణం అయింది. దీనికి తోడు ఇప్పుడు ఇడ్లీ వేసేందుకు ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నారు. వేడి వేడి సాంబారును, టీని సైతం ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేస్తున్నారు. ఇలా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడటం వలన అటు పర్యావరణానికి, ఇటు ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది. అందువల్లే ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాయి. కానీ ఒంగోలు జిల్లాలో మాత్రం ప్లాస్టిక్ కవర్ల వినియోగం మాత్రం తగ్గలేదు. పైగా ఇక్కడి నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ఇతర సామాగ్రి ఎగుమతి అవుతుంది. యధేచ్ఛగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం కీలకంగా మారిన వ్యాపారులు ఇతర ప్రాంతాలకు ప్లాస్టిక్ సరఫరా కట్టడి చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అధికారులు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## మత్స్యకారుల అభివృద్ధి పథకాల అమలు గురించి ప్రస్తావించిన ఎంపి మాగుంట

ఒంగోలు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్‌లో, ప్రకాశం జిల్లాలో పిఎం మత్స్య సంపద యోజన క్రింద గత ఐదేళ్లుగా ప్రాజెక్టుల అమలు, కేటాయించిన-వినియోగించిన నిధులు, లబ్దిదారులు, నైపుణ్య పెంపుకు శిక్షణ, అవగాహన కార్యక్రమాల గురించి పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. ఇందుకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి జార్జి కురియన్ సమాధానమిస్తూ 2020-21 నుండి 2024-25 దాకా ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమ, చేపల ఉత్పత్తిదారుల అభివృద్ధికై 39 రకాల యూనిట్‌లకు రూ.2399 కోట్ల వ్యయంతో పనులకు ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 317558 మంది, ప్రకాశం జిల్లాలో 13203 మంది మత్స్యకారులు లబ్దిపొందారని, 525 మందికి శిక్షణ, 7750 మందికి అవగాహన కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రకాశం జిల్లాలో 30345 యూనిట్‌లు మంజూరు కాగా 19441 యూనిట్‌లు పూర్తి అయ్యాయని తెలిపారు.

# సముద్రంలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**సింగరాయకొండ, మార్చి 20,(ప్రభాతవార్త**

మండలంలోని పాకల సముద్రంలో గల్లంతైన సిసింద్రీ(27)యువకుడి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ బి. మహేంద్ర తెలిపారు. మండలంలోని పాకల సముద్ర తీరంలో గత బుధవారం సాయంత్రం టంగుటూరు మండలం, ఎం.నిడమానూరు ఎస్సీ కాలనీకి చెందిన చట్రాగడ్డ సిసింద్రీ (27)తన తోటి మిత్రులైన దినేష్,హర్షలతో కలిసి పాకల సముద్రంలో స్థానానికి వెళ్లారు. మద్యం మత్తులో సముద్రంలో మునుగుతూ అలల ఉధృతికి సిసింద్రీ (27) సంవత్సరాలు వయస్సు కలిగిన యూవకుడు సముద్రంలో గల్లంతయ్యాడు. మిగతా ఇద్దరు మిత్రులు సిసింద్రీ కోసం వెతుకులాట ప్రారంభించి ఆ తరువాత ఎంతసేపటికి కనపడకపోవడంతో స్థానిక మెరైన్ పోలీసులకు సమాచారం అందించారు.మునిగిన ప్రదేశంలో ఒడ్డున సిసింద్రీ చెప్పులు, బట్టలు ఉండడం గుర్తించారు.ఈ విషయాన్నీ స్థానిక మెరైన్ పోలీసులు సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్రకు సమాచారం అందించారు. ఎస్సై బి. మహేంద్ర, మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు సహాయంతో బుధవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడంతో సాయంత్రానికి మృతదేహం ఒడ్డుకు చేరింది. ఈ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# యర్రగొండపాలెంకు రోజుకు రెండు బస్ సర్వీసులు

**దొనకొండ ,మార్చి 20,(ప్రభాతవార్త**

దొనకొండ నుండి యర్రగొండపాలెంకి గతంలో ఉన్న బస్ సర్వీసులు కొంతకాలంగా లేవు. ప్రస్తుతం మరలా పొదిలి దొనకొండ రుద్రసముద్రం కొచ్చెర్లకోట తోకపల్లి మీదుగా యర్రగొండపాలెంకు మరలా రోజుకు రెండు బస్ సర్వీసులు ప్రారంభించారు...పొదిలిలో ఉదయం5:45కి బయలుదేరి దొనకొండకు 6:40కు వచ్చి యర్రగొండపాలెంకు 8:45కు రీచ్ అవుతుంది. మరలా మధ్యాహ్నం పొదిలిలో 12:30కు బయలుదేరి దొనకొండకు 1:15 నిమిషాలకు వచ్చి ఒకటిన్నరకు బయలుదేరి 3:30 నిమిషాలకి యర్రగొండపాలెం చేరుకుంటుంది. ఉదయం పూట యర్రగొండపాలెం నుంచి తొమ్మిది గంటలకు బయలుదేరి దొనకొండకు 10 గంటల 45 నిమిషాలకు చేరుకొని 11:00 తిలీ కు బయలుదేరి 12:00 గంటలకు పొదిలి చేరుతుంది.మరలా సాయంత్రం వేళ 3:45కి యర్రగొండపాలెంలో బయలుదేరి దొనకొండకు 5:30కు చేరుకొని 5:45కు బయలుదేరి పొదిలికి 6:45కి చేరుకుంటుంది.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా అందరికీ ఈ విషయాన్ని తెలియపరచవలసిందిగా కోరుతున్నాం.

# కామరాజు తిరునాళ్లకు సౌకర్యాలను కల్పించండి

## - సబ్ కలెక్టర్‌ను కోరిన కమిటీ సభ్యులు



**మార్కాపురం, మార్చి 20 ,(ప్రభాతవార్త**

కాటమరాజు తిరునాళ్ల ఈనెల 29న జరగనున్న నేపధ్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ గురువారం కాటమరాజు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రాజు యాదవ్ కలెక్టర్‌ను కాటమరాజు జాతరకు హాజరుకావాలని కోరారు. పెద్ద ఎత్తున జరిగే ఈ జాతరకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు హాజరవుతారని వారికి అవసరమయ్యేలా సౌకర్యాలు కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు డిహైడ్రేషన్ వంటి సమస్యలు రాకుండా చూడాలని, అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారికి విద్యుత్ శాఖ వారికి సౌకర్యాల విషయంలో ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, వెంకట రాజు యాదవ్ నాగం వెంకటేష్ యాదవ్‌లు కలెక్టర్‌కు ప్రత్యేకంగా సత్కరించారు. ఇది కాటమరాజు తిరునాళ్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేందుకు సహకరిస్తానని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు.

# 22న ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



**మార్కాపురం, మార్చి 20, (ప్రభాతవార్త**

నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి తెలిపారు. జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10గంటలకు ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, నియోజకవర్గంలోని మీ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## బడ్జెట్‌ను సవరించి వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

### - సీపీఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా



**మార్కాపురం, మార్చి 20, (ప్రభాతవార్త**

రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు అన్న కేటాయించాలని, నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ వర్తింపచేసి ఒక్కొక్క పీడీఎఫ్ 20 లక్షలు చెల్లించాలని, వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ధర్నా నిర్వహించారు. ముందుగా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఆ తర్వాత కోర్టు సెంటర్లో బైటాయించి వాహనాలను స్తంభింపచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని మూడు నియోజకవర్గాల వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు సీపీఎం నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఆందోళనకు నాయకత్వం వహించిన సీపీఎం నాయకులు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని, ముంపు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని, గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం అన్ని గ్రామాల నిర్వాసితులకు ఒకే పర్యాయం ఆర్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, అవార్డు పూర్తి అయిన అనంతరం పెండింగ్‌లో ఉన్న పీడీఎఫ్ కుటుంబాలకు అవార్డు పాస్ చేయాలని కోరారు. కటాఫ్ తేదీని ఎత్తివేసి ప్రాజెక్టు మీరు విడుదల చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు అందరికి ఆర్‌ఆర్ ప్యాకేజీలతో పాటు నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కాపురం అన్ని రకాలుగా వెనుకబడి ఉందని డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెనుకబడ్డ కేంద్రమైన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. మెడికల్ కాలేజీని త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏళ్ల కాలం గడుస్తున్న నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉందని అన్నారు. మార్కాపురం పట్టణంలో సుందరయ్య కాలనీ ఏర్పాటు చేసి 20 సంవత్సరాల కాలం పూర్త అయినప్పటికి ఎలాంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయకపోవడం పాలకుల ప్రేమ ఏ పాటిదో అర్థమవుతుందని అన్నారు. కార్మికులు, కర్షకులు ఈ కాలనీలో జీవనం సాగిస్తున్నారని వారికి వసతులు కల్పించకపోవడం దౌర్భాగ్యకరమని అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప ఇతర సమయాలలో ఈ ప్రాంతానికి నాయకులు వచ్చిన దాఖాలు లేవని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ ధర్నా కార్యక్రమంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు నాయకత్వం వహించిన వారిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌కు నిర్వాసితులు అందజేశారు.

# విద్యార్థినులు చైతన్యవంతులు కావాలి

**మార్కాపురం, మార్చి 20, (ప్రభాతవార్త**

విద్యార్థినులు చైతన్యవంతులు కావాలని శక్తి బృంద సభ్యులు సూచించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మార్కాపురం పోలీసు శాఖ ఆధ్వర్యంలో శక్తి బృందం సంరక్షణ మెలుకువలు, శక్తి యాప్ ఉపయోగాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమాజంలో మనిషి మనుగడ కష్టతరంగా మారిందని, మహిళలకు విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని రక్షణ కోసం చైతన్యవంతులు అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకరు చైతన్యవంతులైతే ఆ కుటుంబం మొత్తం చైతన్యవంతులే అవుతారని వివరిస్తూ చట్టాల గురించి కూడా అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ గురించి వివరించి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.




# లారీ ఏదైనా చోదకుడు అతనే

## - మంత్రి ఆదేశాలు సైతం బేఖాతర్



**బల్లికురవ, మార్చి 20, (ప్రభాతవార్త**

స్థానిక గ్రానైట్ క్వారీల నుండి గ్రానైట్ ముడి రాయిని మార్టూరు, గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్, ఒంగోలు ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఇందులో కొత్త ఏముంది. మామూలే కదా అనుకుంటారా ఉందండి వాహనాన్ని నడిపే ఒక్క చోదకుడికి లైసెన్స్ ఉంటే తప్పు అయినట్లే. బల్లికురవ, మల్లాయపాలెం, కొండాయపాలెం, రగామాలకు చెందిన యువకులే ఈ వాహనాలకు చోదకులుగా వ్యవహరిస్తుంటారు. అందరూ ఆటోలు తోలిన వారే. పది రోజులు ఆటోలు తోలడం, ఆపైన గ్రానైట్ రవాణా లారీ చక్రం పట్టడం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం. ఏ మాత్రం అనుభవం లేని వీరి కారణంగా ప్రజలు, వాహనదారులు, ప్రాణాలు అరచేతబట్టి రహదారులపైకి రావాల్సిన పరిస్థితి. ఇటీవల మార్టూరు పోలీసు స్టేషన్ ఎదురుగా గ్రానైట్ లారీ ద్విచక్ర వాహనదారున్ని ఢీకొన్న ప్రమాదంలో సంఘటన స్థలంలోని మోటారు సైకిల్ నడుపుతున్న వ్యక్తి దుర్మరణం చెందాడు. అప్పుడు రంగ ప్రవేశం చేసిన పోలీసు అధికార యంత్రాంగం, మోటారు వాహనాల తనిఖీ అధికారులు తేల్చింది ఏమిటంటే డ్రైవర్ కు లైసెన్స్ లేదంటే. ఇదే మాట పత్రికలలో పదే పదే నొక్కి వక్కాణిస్తున్న సంబంధిత అధికారులు లో అనుమాత్రం స్పందన ఉండదు. అప్పుడప్పుడు మాత్రం గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్‌లో మూడు జిల్లాల స్థాయి రవాణా అధికారులు వచ్చినప్పుడు మాత్రమే కేసులు నమోదు చేస్తుంటారు. ప్రమాదాలు జరిగినప్పుడు రావడం, ప్రాణాలకు ఖరీదు కట్టే పంచాయతీలో పాలుపంచుకోవడం, తమకు రావాల్సిన వాటా పుచ్చుకొని వెళ్ళిపోవడం, ఇటీవల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండల పర్యటనకు వచ్చినప్పుడు లారీ యజమానులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసిన, ప్రతి వాహన చోదకుడికి లైసెన్స్ తప్పనిసరి అనే నిబంధన అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినా నేటి వరకు ఆ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. మంత్రి ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తుంటారు. అధికారులా మజాకానా ప్రమాదాలు జరిగినప్పుడు రావటం, నానా హంగామా చేయటం, తమ వాటాపుచ్చుకొని వెళ్ళిపోవడం, ప్రజలు ఏమైతేనేం, వారి ప్రాణాలకు ఖరీదు కట్టడం ఆనవాయితీగా మార్చుకున్న అధికారులకు మంత్రి ఆదేశాలు అంతగా రుచించట్లేదు. ఫలితం ప్రజలు షరా మామూలుగా రహదారులకు పైకి వచ్చినప్పుడు ప్రమాదాలతో సహవాసం చేయాల్సిందే.

# పశుగ్రాసం సాగుకు దరఖాస్తు చేసుకోండి

**బల్లికురవ, మార్చి 20, (ప్రభాతవార్త**

మండలంలోని చిన్న, సన్న కారు రైతులు పశుగ్రాసం పెంచడం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల పశువైద్యాధికారి మహేశ్వరరావు అన్నారు. సొంత పొలం, బోరు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన రైతులకు 10 సెంట్లు సాగుకు రూ.660, 50 సెంట్లు సాగు చేయటానికి రూ.32,900 ఇవ్వటం జరుగుతుందన్నారు. రెండేళ్ల కాలపరిమితిలో ఉపాధి హామీ పథకంలో రైతు ఖాతాకు సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు.

## పులి చంపిన ఆవుకు పరిహారం అందజేసిన అటవీశాఖ అధికారులు



**యర్రగొండపాలెంరూరల్, మార్చి 20, (ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతానికి దాపులో ఉండే గ్రామాలు గిరిజన గూడెలకు చెందిన పశువులకు రక్షణ లేకుండా పోతుంది. అక్కడి గ్రామాల దాపులో పులుల సంచారంతో గ్రామాలలో కలకలం రేగుతూనే ఉంటుంది. ఎక్కడో ఓ చోట పులుల దాడులకు పశువులు బలైపోతున్న ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. అదేవిధంగా ఎలుగుబంటుల దాడులలో గాయాలపాలైన వారు కొందరయితే, కళ్ళు, కాళ్ళు పోగొట్టుకుని వికలాంగులుగా జీవనం సాగిస్తున్న వారు, ఎందరో ప్రాణాలు పోగుట్టుకున్న వారు సైతం ఉన్నారు. ఇలా వన్యప్రాణుల దాడులకు బలై వారికి అటవీశాఖ నష్టపరిహారం పేరుతో తులమో ఫలమో అందించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గంజివారిపల్లి రేంజి గంజివారిపల్లె బీటులో జగ్గంవారిపల్లెకు చెందిన రైతుకు సంబంధించిన ఆవు ఇటీవల పులి చేతిలో చంపబడిన విషయం విధితమే. దాంతో పులి చేతిలో మరణించిన ఆవుకు నష్టపరిహారంగా మార్కాపురం అటవీశాఖ అధికారులు ఆవు యజమాని అయిన ఎం శ్రీనివాసులుకు రూ.38వేలు మంజూరు చేయడం జరిగిందని, రూ.38వేల చెక్కును గంజివారిపల్లె రేంజర్ ఉత్తర్వుల మేరకు అవీశాఖ అధికారులు ఆవు బాధితుడు శ్రీనివాసులుకు గంజివారిపల్లె సెక్షన్ అధికారి పి కరీముల్లా, బీటు అధికారి ఏ భానుప్రసాద్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీలోని తమ పశువులను చంపిందని పులిమీద పెట్టుకోవద్దని కోరారు. అడవిలోని వన్యప్రాణులకు ఎటువంటి హాని తలపెట్టకుండా అటవీశాఖ అధికారులకు చేయూత ఇవ్వాలని కోరారు.

# మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన బిజేపి నాయకులు



**గిద్దలూరు, మార్చి 20,(ప్రభాతవార్త**

ఎండలు విపరీతంగా పెరిగిన కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గిద్దలూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం ప్రతి సెంటర్‌లో చలువ పందిళ్ళు, చల్లని నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు నగర పంచాయితీ కమీషనర్ ఐ శ్రీనివాసులును కోరారు. పట్టణంలో చలివేంద్రాలు, చలువ పందిళ్ళు అవసరాన్ని గుర్తించి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని కావునా ప్రతి వారము దోమల ఫాగింగ్ తప్పనిసరిగా కొనసాగించాలని, గాంధీబొమ్మ సెంటర్‌లో యూరినల్ సెంటర్ టాయిలెట్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, పట్టణ నాయకులు మునగనూరి రామకృష్ణ, సీనియర్ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, గర్రె శ్రీధర్, కొప్పరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం అందించిన వైసిపి యువనాయకులు రామచంద్రారెడ్డి



**గిద్దలూరు, మార్చి 20, (ప్రభాతవార్త**

మండలంలోని ఓబులాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున పూరిగుడిసె కాలిపోయిన బాధితురాలు దుగ్గిపోగు రాములమ్మకు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపి యువ నాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.10వేల ఆర్థికసహాయం అందించారు .అగ్నిప్రమాదంలో ఇంటిలోని సామాగ్రితో పాటు కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన నగదు కూడా అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న వైసిపి యువనాయకులు రామచంద్రారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలికి స్వయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బొర్రా కృష్ణారెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ శీలం పొట్రెడ్డి, ఎంపిటిసి దేవదాస్, వార్డు సభ్యులు భూమిరెడ్డి, ఐ దిలీప్ రెడ్డి, తాటగిరి ప్రతాప్, దుగ్గిపోగు యావన్ కొమ్మునూరి సుబ్బయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరుల కోసం ఎమ్మెల్యే తాటిపర్తి ఇఫ్తార్ విందు

**యర్రగొండపాలెంరూరల్, మార్చి 20, (ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్‌ముస్లీం షాదీఖానాలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీంలకు నేటి శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని యర్రగొండపాలెం పట్టణంలోని ముస్లీం సోదరులకోసం మాచర్ల రోడ్డులోని ముస్లీంల షాదీఖానాలో శుక్రవారం సాయంత్రం 6గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్ని మజీద్‌లకు చెందిన జమాయతేలు, కఠోర ఉపవాస దీక్షలతో ఉన్న అందరు పెద్దలు, పట్టణంలోని ముస్లీం సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## ముప్పళ్ళపాడు జడ్పీ హైస్కూల్లో కొటికల పెద్దక్క 108వ జయంతి వేడుకలు



**హనుమంతునిపాడు, మార్చి 20, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్న ముప్పళ్ళపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొటికల పెద్దక్క(బువ్వ జేజ) 108వ పుట్టిన రోజు కార్యక్రమం మనువళ్లు కొటికల బాదుర్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పెద్దల యందు ప్రేమతో గత 108 సంవత్సరాల క్రితం పుట్టిన నానమ్మ జయంతి కార్యక్రమం మన పాఠశాలలో గత పది సంవత్సరాలుగా జరుపుకోవాలని ఆలోచన రావడం అభినందనీయమని అన్నారు. పెద్దక్క కుటుంబం ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ, విద్యార్థులకు అన్న సంతర్పణ పెన్నులు, ప్యాడ్లు, ఐదుగురు మహిళలకు సన్మానం చేసి చీరలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థిలో సాయం చేసే గుణం ఉండాలని అంకితభావంతో పని చేస్తే ఏ పనినైనా సాధించవచ్చని అన్నారు. ముప్పళ్లపాడు పంచాయతీ నుండి 56 మంది ఉపాధ్యాయులుగా ఎంపికై ఉన్నారని, కొందరు క్రీస్తు శేషులై ఉన్నారు. కొందరు రిటైర్డ్ అయ్యారు, కొందరు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలని అన్నారు. అనంతరం కొటికల అంకాలమ్మ ఓసూరి శుభలక్ష్మమ్మ బొప్పరాజు లలితాదేవి, బొప్పరాజు శివమ్మ, బొప్పరాజు సుబ్బలక్ష్మమ్మలను సన్మానం చేయడం జరిగింది. తదుపరి పాఠశాల సిబనంది కొటికల బాల బాదుర్లకు శాలువా కప్పి మెమోంటోను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలోఎంఈఓ-2 రమణయ్య,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు కుందురు వెంకటేశ్వరరెడ్డి, కుదారి రామ్‌మోహన్, సీఆర్‌పీ కొటికల చిన్న బాదుర్ల, ముప్పలపాడు సర్పంచ్ కొటికల అంకాలమ్మ, దిరిశనం వెంకటేశ్వరరెడ్డి, వెండి దండి మాలకొండరెడ్డి, వెండిదండి శివారెడ్డి, దమ్ము చెన్నకేశయ్య, పెరుమాళ్ళ బాలచెన్నయ్య, కొటికల రామకృష్ణ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కుమ్మరి నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు వినతి



**కొనకనమిట్ల, మార్చి 20, (ప్రభాతవార్త**

పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. వివిధ రకాల సర్వేలు నిర్వహించడంతో పాటు సచివాలయాల పనులు వల్ల మరింత పని భారం పెరిగిందని,దీంతో మానసికంగా, శారీరకంగా అలసిపోవడంతో పాటు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. సచివాలయం పనులు మినహాయించాలని కోరారు. ఇప్పటికే ఇంటి పన్నులు వసూళ్లు చేపడుతున్నామని, సర్వేలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, పిచ్చయ్య బాబు, వడ్డే బ్రహ్మనాయుడు, గుర్రం భాస్కర్, షేక్ కాశీం వలి, సుఖందర్, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## వెలుగొండస్వామి తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ



**కొనకనమిట్ల, మార్చి 20, (ప్రభాతవార్త**

మండలంలోని వెలుగొండ శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 21,22,23వ తేదీల్లో వరుసగా గరుడ, గజ, రథోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. తిరుణాళ్ల (గజోత్సవం) నాడు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ నేపధ్యంలో గురువారం వెలుగొండ క్షేత్రాన్ని సందర్శించారు. ప్రభలు ఏర్పాటు చేసే స్థలాలను, ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వివిధ సూచనలు చేశారు. తిరుణాల సందర్భంగా ట్రాఫిక్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, డీఎస్పీ, సీఐ, ఎస్సైలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీ కృష్ణ యాదవ అన్నదానం సత్రం సందర్శించి ఆ సత్ర కమిటీ అధ్యక్షులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పిన్నిక హరికుమార్‌ను డీఎస్పీ కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. వీరితో పాటు పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎస్సై రాజ్ కుమార్ ఉన్నారు.

# హనుమంత వాహనంపై శ్రీవారు

**కొనకనమిట్ల, మార్చి 20, (ప్రభాతవార్త**

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ క్షేత్రంలో అలివేలు మంగా సమేత లక్ష్మీ శ్రీ వెంకటేశ్వరస్వామి(శ్రీవారు) బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం రాత్రి ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు హనుమంత వాహనంపై వెలుగొండ పురవీధుల్లో ఊరేగారు. అర్చకులు నంద్యాల ప్రసాదాచార్యులు, కొడవటి గంటి వెంకటరమణాచార్యులు, భార్గవరమణ చార్యులు ఆధ్వర్యంలో తొలుత మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డిల పర్యవేక్షణలో మధ్యాహ్నం గ్రామోత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో ఉభయ దాతలు పాల్గొని తొలుత హోమాలు నిర్వహించారు. శుక్రవారం గరుడోత్సవం వైభవంగా జరగనుంది.

# జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

## - అభివృద్ధిపై ప్రత్యేక రివ్యూ



**మద్దిపాడు, మార్చి 20, (ప్రభాతవార్త**

గ్రామాల్లో హౌస్ టాక్స్, నాన్ టాక్స్ వసూళ్లపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టి టార్గెట్లను పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకటనాయుడు పేర్కొన్నారు. గురువారం నాడు మండలపరిధిలోని ఇనమనమెల్లూరు గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసి హౌస్ టాక్స్, నాన్ టాక్స్ వసూళ్లపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆదేశాలను అనుసరించి ఈ నెలాఖరు లోపు టాక్స్ మొత్తం పూర్తిగా వసూళ్లు చేయాల్సి ఉన్నందున, ఇనమనమెల్లూరు గ్రామ పంచాయతీ నందు ఇంకా వసూళ్ల కావాల్సిన టాక్స్ రూ.2,78,435ల వసూళ్లకై ప్రత్యేక చర్యలు చేపట్టి, పన్నుల వసూళ్ల మిక్కిలి వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బందికి కూడా టాక్స్ వసూళ్ల టార్గెట్ ఇచ్చి, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయాలలోనూ, ప్రభుత్వ సెలవు దినములలో తప్పక గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఈ నెలాఖరు లోపే వంద శాతం పన్నుల వసూళ్ల చేసేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ఈదుపల్లి సునీతను ఆదేశించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణపై రివ్యూ నిర్వహించారు. గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం(ఎస్‌డబ్ల్యూపీసీ)ను పూర్తి వాడుకలోనికి తీసుకొని రావాలని, గ్రామం నందు ఎటువంటి చెత్త కుప్పలు లేకుండా చర్యలు తీసుకొని, గ్రామంలోని గృహముల నుండి ప్రతి రోజు చెత్తను స్వీకరించి సదరు చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రంనకు తరలించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సదరు చెత్త నుండి సంపద సృష్టించి, గ్రామంలో మౌలిక వసతుల కల్పన మెరుగు పడేలా చ్యలు తీసుకోవాలని, ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి గ్రామంలో అపరిశుభ్రతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, వారంలో మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఐవీఆర్ సర్వే జరుగుతున్నందున గ్రామ ప్రజల నుండి వచ్చు ఫీడ్ బ్యాక్ పాజిటివ్‌గా ఉండేందుకు ప్రతి రోజు గ్రామంలో చెత్త సేకరణ తప్పనిసరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు పీఆర్ ఒన్ యాప్ నందలి అన్ని విధులను(టాస్క్)లను వెంటనే పూర్తి చేసి, గ్రామ ప్రజలకు ఎటువంటిఅసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, సదరు వైనము యాప్ నందు తప్పక అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## ప్రత్యేకంగా మండల అభివృద్ధి రివ్యూ :

తదుపరి హౌస్ టాక్స్, గ్రామ పరిశుభ్రత విషయంలో ప్రత్యేకంగా మండల అభివృద్ధిపై ఈవోఆర్డీ కొండపి రఘుబాబుతో రివ్యూ నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో హౌస్ టాక్స్, నాన్ టాక్స్ వసూళ్ల నెలాఖరులోపు వంద శాతం జరిగేలా ప్రతి పంచాయతీ కార్యదర్శికి టార్గెట్ ఇచ్చి, నెలాఖరు వరకు పన్నులు వసూళ్లకై ప్రతి గ్రామ పంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉదయం, సాయంత్రం, ప్రభుత్వ సెలవు దినములలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు, పంచాయతీ కార్యదర్శులతో పాటు పన్నుల వసూళ్ల కార్యక్రమంలో పాల్గొని ఈ నెలాఖరు కల్లా ప్రతి గ్రామ పంచాయతీలో వంద శాతం పన్నులు వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఆర్ ఒన్ యాప్ నందలి అన్ని విధులను(టాస్క్)లను ప్రతి పంచాయతీ కార్యదర్శి వెంటనే పూర్తి చేసి, గ్రామ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకునేలా, సదరు వైనము యాప్ నందు అప్లోడ్ చేసేలా ప్రతి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఈవోఆర్డీ కొండపి రఘుబాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కొండపి రఘుబాబు, పంచాయతీకార్యదర్శి ఈదుపల్లి సునీత, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

